నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,28 నవంబర్ 2024



# బహుజన్ లాయర్స్ ఫొరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వెన్నాపు సుధాకర్




**పెరవలి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర బహుజన్ లాయర్స్ ఫొరం ప్రధాన కార్యదర్శిగా వెన్నపు సుధాకర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నవంబర్ 24 వ తేదీన ఆదివారం విజయవాడలోని మారుతి ఫంక్షన్ హాల్ లో జరిగిన రాష్ట్ర బహుజన్ లాయర్స్ ఫోరం ప్రథమ వార్షికోత్సవంలో రాష్ట్ర అధ్యక్షులు నారాయణప్ప అధ్యక్షతనజరిగిన సమావేశానంతరం రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం కానూరు గ్రామానికి చెందిన న్యాయవాది వెన్నపు సుధాకర్ ని బహుజన లాయర్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా ఏకగ్రీవం గా ఎన్నుకొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ జిల్లా జడ్జీలు పి గుర్రప్ప కృష్ణప్ప గార్లు మరియు బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బి పరంజ్యోతి గారు రిటైర్డ్ డిజిపి ప్రస్తుతం బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ పూర్ణచంద్రరావు గారు పాల్గొన్నారు. వెన్న సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ న్యాయవాదుల సమస్యలపై బహుజన లాయర్స్ ఫోరం పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదించారు కోర్టు యందు ఏపిపి పిపి ఏజిపి జిపి తదితర నామినేటెడ్ పోస్టులలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఉండాలని అలాగే హైకోర్టు న్యాయమూర్తుల నియామకంలో రిజర్వేషన్లు అమలు చేయాలని పేర్కొన్నారు. రాబోవు రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలలో బిఎల్ఎఫ్ పోటీ చేస్తుందని పేర్కొన్నారు.

## పీడిఎస్ బియ్యం అక్రమ తరలింపు నిరోధానికి

# పటిష్ట నిఘా,నిశితమైన తనిఖీ వ్యవస్థల ఏర్పాటు







– జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి వెల్లడి

– నౌకలో లోడింగ్ జరుగుతున్న బియ్యాన్ని ఆకస్మిక తనిఖీ

**ఉమ్మడి గోదావరి జిల్లాల సూర్యబ్యూరో :** కాకినాడ యాంకరేజి పోర్ట్ ద్వారా పీడిఎస్ బియ్యం అక్రమంగా విదేశాలకు తరలిపోకుండా నిరోధించేదుకు పటిష్టమైన నిఘా, నిశితమైన తనిఖీ వ్యవస్థలను ఏర్పాటు చేసామని జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు. కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు పీడిఎస్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో బుధవారం యాంకరేజి పోర్ట్ లో స్టెల్లా ఎల్ నౌకలో లోడింగ్ జరుగుతున్న బియ్యాన్ని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నికల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి తీరంలోని రాష్ట్ర ప్రత్యేక రక్షణ దళం కార్యాలయం నుంచి సముద్రంలో లంగరు వేసిన ఈ షిప్పు వద్దకు చేరుకుని తనిఖీలు చేశారు. నౌకలో అప్పటికే లోడ్ చేసిన బియ్యం నమూనాలను సేకరించి, సిబ్బందిని లోడ్ చేస్తున్న బియ్యం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన యాంకరేజ్ పోర్టుకు చేరుకుని తనిఖీ వివరాలను మీడియా ప్రతినిధులకు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ యాంకరేజ్ పోర్టు నుంచి విదేశాలకు అక్రమంగా బియ్యాన్ని తరలిస్తున్నారనే సమాచారంతో రెవెన్యూ, మెరైన్ పోలీస్, టెక్నాల్ అధికారులు, పోర్ట్ సిబ్బందితో కలిసి సముద్రంలో బియ్యం లోడింగ్ జరుగుతున్న స్టెల్లా ఎల్ షిప్పును ఆకస్మికంగా తనిఖీ చేసి నమూనాలు సేకరించడం జరిగిందన్నారు. నౌకలోని 5 హేచస్‌లో 52 వేల టన్నుల లోడింగ్ సామర్థ్యంగాను, 38 వేల టన్నులు అప్పటికే లోడింగ్ జరిగిందన్నారు. దీనిలో బాయిల్స్ రైస్‌తో పాటు, 640 టన్నులు పీడీఎస్ బియ్యం ఉన్నట్లు గుర్తించమన్నారు. ఈ 640 టన్నుల బియ్యం కూడా గతంలో ప్రభుత్వం సీజ్ చేసి, బ్యాంక్ గ్యారంటీలు తీసుకుని రిలీజ్ చేసిన స్టాక్‌గా గుర్తించినట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. కాకినాడ పోర్ట్ నుండి పీడిఎస్ బియ్యం అక్రమ తరలింపు నిరోధానికి నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసామని, అనుమానిత కార్యకలాపాలపై తనిఖీలు కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఈ సందర్భంగా తెలిపారు. తనిఖీలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, పోర్టు సీఐ పి.సునీల్ కుమార్, ఏపీ ఎస్పీఎఫ్ అధికారి ఓ.శ్రీధర్, పోర్టు కన్జర్వేటర్ వీరబాబు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవింద గిరి హుండీ ఆదాయం రూ.8,04,500లు



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** టి.టి.డి. గోవిందగిరి శ్రీవారి హుండీ ఆదాయం 10 నెలలకు రూ.8,04,500లు వచ్చినట్టు ఆలయ అధికారులు బుధవారం తెలియజేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం ఐ.పోలవరం వద్ద గోవింద గిరి పై తిరుమల తిరుపతి దేవస్థానం వారు నిర్మించి నిర్వహిస్తున్న శ్రీవేంకటేశ్వరస్వామివారి దివ్య క్షేత్రంలో (హుండీ లెక్కింపు) పరకామణి సేవ తిరుమల తిరుపతి విజిలెన్స్ డిపార్ట్మెంట్ జిమేధారు చిన్నశ్రీనివాసులు పర్యవేక్షణలో ఆలయ అధికారులు నారాయణరాజు, శివరామ్ ఆధ్వర్యంలో జరిగింది. స్థానిక శ్రీవారి సేవక బృందం కో–ఆర్డినేటర్ నల్లమిల్లి వేంకట రామారెడ్డి బృందం, ఆలయ సిబ్బంది ఈకార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో అర్చక స్వాములు బ్రహ్మశ్రీ దీవి పార్ధ శ్రీనివాస్, బ్రహ్మశ్రీ గోవర్ధనం శ్రీమణికంఠాచార్యులు, వేదపండితులు సాయిరాంశర్మ ఘనపాఠి ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. 2024 జనవరి నెల తరువాత తిరిగి ఇప్పుడు హుండీ లెక్కించడం జరిగిందని, పది నెలలకు హుండీ ఆదాయం రూ.8,04,500లు వచ్చిందని, ఈ మొత్తాన్ని తిరుమల హుండీ అక్కౌంట్స్ అధికారులు సమక్షంలో బ్యాంకులో జమ చేశామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది వినోద్ సహకారం అందించారని, సేవకులకు, బ్యాంక్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## మండలంలో పాలిథిన్ కవర్లు నిషేధించాలి

– ఎంపీడివో యాదగిరేశ్వరరావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఈనెల 30కి మండలంలో పూర్తిగా పాలిథిన్ కవర్లు వాడకం నిషేధించాలని ఎంపీడివో యాదగిరే శ్వరరావుఅన్నారు. జిల్లా కలెక్టర్ వారి ఉత్తర్వులు మేరకు మండ లంలో గల అన్ని రకాల వర్తక దుకాణాల్లో, టీ స్టాల్, భోజన హొటల్లలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

ఈ మేరకు మండలంలోనిపంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే వారపు సంతల్లో, గ్రామ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. పాలిథిన్ కవర్లు బదులు జ్యూట్ బ్యాగ్స్, క్లాత్ బ్యాగ్స్, తదితర బ్యాగ్స్ ఉపయోగించుకోవాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిషేధం పై ప్రజలు, వ్యాపారులు సహకరించాలని ఎంపీడీవో కోరారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

– జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్






**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లాలో బాల్య వివాహాలు నిర్మించే బాధ్యత మన అందరిపై ఉందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక గిరిజన సంక్షేమశాఖ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో బుధవారం బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు బాల్య వివాహాల నిర్మూలన కార్యక్రమంలో అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి జి. సాయి ప్రశాంత్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలన కోసం అందరూ అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. బాల్య వివాహాలు అనేది ఒక సాంఘిక దురాచారమన్నారు. 18 సంవత్సరాలు నిండకుండా పెళ్లిళ్లు చేసుకుంటే అనేక సమస్యలు వస్తాయన్నారు. డిసెంబర్ ఏడో తారీఖున విద్యార్థుల పేరెంట్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆ పేరెంట్ మీటింగ్‌లో చదువుతున్న బాలికలందరూ నేను మంచి ఉద్యోగం సంపాదించుకున్న తర్వాత పెండ్లి చేసుకుంటానని మీ మీ తల్లిదండ్రులకు తెలియజేయాలని కలెక్టర్ విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ బాల్యవివాహాలు మనమందరం కలిసి అరికట్టాలని పిలుపునిచ్చారు. గిరిజన బాలికలకు ప్రభుత్వం ద్వారా ఉచిత విద్య భోజన వసతి ఏర్పాటు చేయడం జరుగుతుందని బాలికలందరూ విద్యపై దృష్టి పెట్టాలని ఆయన అన్నారు. రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్ప శ్రీ మాట్లాడుతూ బాలికలకు జీవితంలో మంచి భవిష్యత్తును ఇచ్చేది ఒక విద్య మాత్రమేనని ఆమె అన్నారు. ఆర్థిక అభివృద్ధి చెందాలంటే మంచి చదువులు చదివి మంచి మంచి ఉద్యోగాలు పొందాలని అదేవిధంగా ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్, లాయర్, సైంటిస్ట్ అవ్వాలనుకునేందుకు ఒక గోల్ పెట్టుకోవాలని ఆ గోల్ సాధించేవరకు మంచి చదువు చదవాలని విద్యార్థులను ఆమె తెలిపారు. రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ మాట్లాడుతూ తక్కువ వయసులో పెండిండ్లు చేసుకుంటే అనేక రకాలైన సమస్యలతో బాధపడవలసి వస్తుందని ఆయన అన్నారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత 30 సంవత్సరాల లోపు వయసులో ఉద్యోగాలు వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేసుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని విద్యార్థులకు ఆయన తెలియజేయడం జరిగింది. ఎక్కడైనా బాలికలకు సమస్యలు ఉన్న ఎడల మా దృష్టికి తీసుకురావాలని ఆయన అన్నారు. అనంతరం బాల్యవివాహాల నిర్మూలన కోసం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి వాల్ పోస్టర్లను విద్యార్థులతో ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయశాంతి, తాసిల్దార్ ఏఎస్ రామకృష్ణ, ఎంపీడీవో ఎస్ శ్రీనివాసరావు, సిడిపిఓ సంధ్యారాణి, గురుకులాల ప్రిన్సిపల్ ఏలీషా, అన్నమణి, బి.ఎస్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెరటి కోళ్ల పెంపకంపై గిరిజన మహిళలకు శిక్షణ




**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** పందిరి మామిడి కృషి విజ్ఞాన కేంద్రంలో పెరటి కోళ్ల పెంపకంలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులపై గిరిజన మహిళలకు శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించడం జరిగింది. అలాగే 100 మంది గిరిజన మహిళలకు ఉచితంగా మేలైన రకాల కోళ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ కె.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ గిరిజన మహిళలు వ్యవసాయం, ఉద్యాన పంటలు సాగుతో పాటు కోళ్లు పెంచుకొని వాటి గుడ్లు ద్వారా వచ్చే ఉత్పత్తులను అమ్ముకోవడం ద్వారా అధికంగా ఆదాయం పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం మత్స్య శాస్త్రవేత్త కె.వీరాంజనేయులు మాట్లాడుతూ గిరిజన ప్రాంతానికి అనువైన మేలి రకం కోళ్లయిన శ్రీనిధి, వనరాజ కడకనాథ్, తదితర రకాలు ఏజెన్సీ ప్రాంతానికి అనువైనవని ఆయన పేర్కొన్నారు. కోళ్లకు దాణాగా మొక్కజొన్న, రాగులు, సామలు, అజోల్లతో కలిపి ఇమ్మని సూచించారు. అలాగే కోళ్లకు ఇవ్వాల్సిన టీకాలు, పెరుగుటకు కావలసిన మినరల్స్, విటమిన్స్ గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు (ఏడిహెచ్) సూర్యనారాయణమూర్తి, వెటర్నరీ డాక్టర్ యు వీరేందర్, కెవికె శాస్త్రవేత్తలు క్రాంతికుమార్ ప్రవీణ్ బాబు, దారగూడెం, పూతిగుంట, పెదకొండ గ్రామాలకు చెందిన గిరిజన మహిళలు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహర్షిలో లయన్స్ ఎలైట్ చే వైద్య శిబిరం






**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వైద్య శిబిరాల ద్వారా పిల్లలకు ఆరోగ్య సేవలు అందించేందుకు ఎంతో వీలుంటుందని లయన్స్ ఎలైట్ క్లబ్ అధ్యక్షులు మైలవరపు సత్యనారాయణ అన్నారు. స్థానిక మహర్షి బులుసు సాంబమూర్తి పాఠశాలలో లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఈశ్వర్ కుమార్ పర్యటన సందర్భంగా ఏర్పాటుచేసిన దంత మరియు నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రెండు శిబిరాలను గవర్నర్ ఈశ్వర్ కుమార్ లాంచనంగా ప్రారంభించారు. మహర్షి పాఠశాలలో విద్యార్థులకు ఈవైద్య సేవలు ఎంతో ఉపకరించడమే కాక వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించేందుకు వీలు ఉంటుందని దానికి అనుగుణంగా వారందరికీ వైద్య సేవలు అందించేందుకు వీలుంటుందని గవర్నర్ ఈశ్వర్ కుమార్ అన్నారు. క్లబ్ వ్యవస్థాపకులు మెంటర్ పిడిజి ముంజులూరి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ మహర్షి విద్యార్థినిలు అందరిలాగా జీవనాన్ని గడప లేనివారికి అండగా మహర్షి పాలకమండలి ఉండటం గొప్ప విషయం అన్నారు. ఎప్పటికప్పుడు వారి బాగోగులతోపాటు విద్యాభివృద్ధి కూడా నిరంతరం పరిశీలించడం సాహసంతో కూడిన పనిగా ఆయన అభివర్ణించారు. మహర్షి పాఠశాల కమిటీ అధ్యక్షులు జవహర్‌అలీ మాట్లాడుతూ మా పాఠశాల ప్రాంగణంలో వైద్య సేవలతో పాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల లయన్స్ ఎలైట్ క్లబ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు .వాసన్ ఐ కేర్ వైద్యులు డాక్టర్ సోమనాధ్, డాక్టర్ చిన్నారెడ్డిలు విద్యార్థులందరి నేత్రాలను పరీక్షించి పలు సూచనలు చేశారు. అదేవిధంగా ప్రముఖ దంత వైద్యులు డాక్టర్ స్వరూప్ పిల్లలందరి దంతాల పరీక్షించి తీసుకోవలసిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు చోరికి గురి

– వందల ఎకరాల భూములు అన్యాక్రాంతం – నిద్రా వ్యవస్థలో రెవెన్యూ శాఖ అధికారులు



**ఎటపాక,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీలో భూములు చోరీకి గురయ్యాయి. గిరిజన చట్టాలకు తూట్లు పొడుస్తూ గిరిజనేతరులు భూములు కబ్జా చేస్తున్నారు. ఈ తంతు బహిరంగంగా జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పరిధిలో గల లక్ష్మీదేవి పేట, ఎటపాక, రాజుపేట, చెన్నంపేట, చింతలగూడెం,కన్నాయిగూడెంలలో వందలఎకరాల భూములు గిరిజనేతరులు అయిన బడాబాబులు కబ్జా చేసినా అధికారులు మాత్రం మాకు ఎటువంటి సంబంధం లేదు అన్నట్టు వ్యవహరిస్తున్నారు. ఈప్రాంతంలో గిరిజన చట్టాలైన1/70 చట్టం,పెసా చట్టం అమల్లో ఉన్నాయి. అయిన కొంతమంది గిరిజనేతరులు ప్రభుత్వ భూములను కబ్జా చేసి, రెవెన్యూ శాఖ అధికారుల అండదండలతో వారి పేరుపై భూపట్టాలు చేయించుకుని, అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. రాష్ట్రం విడిపోక ముందు ఉన్న ప్రభుత్వ భూములు ఇప్పుడు ఎక్కడికి పోయాయని, పేదవాడికి సెంటు భూమి కావాలన్న తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా తిరగవల్సింది అని, అదే బడాబాబులు ఒకసారి వస్తే వారి పని అవుతుంది..రెవిన్యూ శాఖ అధికారులు బడా బాబుల కోసం పని చేస్తున్నారా లేక పేద వారి కోసం పని చేస్తున్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. రెవిన్యూ శాఖ అధికారుల అండదండలతో ఎక్కడ కాళీ స్థలం కనిపిస్తే అక్కడ పాగా వేసి, భూ పట్టాలు వారి పేరు మీదగా మార్చుకొని, విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఎటపాక మండల పరిధిలో గల లక్ష్మీదేవి పేట, మేడువాయి, రాజుపేట,ఎటపాక గ్రామాలు తెలంగాణా రాష్ట్రం భద్రాచల పట్టణానికి ఆనుకొని ఉండటంతో ఇక్కడ భూములకు విలువ పెరిగింది. ఇదే అదురుగా భావించి భూబకాసురులుప్రభుత్వభూమిని సైతం ఆక్రమించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈభూములలో అక్రమ కట్టడాలు నిర్మించి, విక్రయిస్తున్నారు. ఈఅక్రమ కట్టడాలకు ఎటువంటి అనుమతులు లేవు. అయినా అధికారులునిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఈ భూకబ్జా వెనుక సూత్రధారులు ఎవరు, ఈఅక్రమ కట్టడాల వెనుక పాత్రధారులు ఎవరు,వీటిపై రెవెన్యూశాఖ అధికారులు దృష్టి సారిస్తారా, ముడుపులు మత్తులోనే ఉండిపోతారా వేచి చూడాలి.

## ఘనంగా ముగిసిన ఎం.ఎస్.ఎన్. చారిటీస్ వన సమారాధన మహోత్సవం



**కాకినాడ,మేజర్ న్యూస్ :** దేవదాయ ధర్మదాయ శాఖ, ఎం.ఎస్.ఎన్. చారిటీస్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీ బాలాత్రిపుర సుందరి సమేత శ్రీ సంగమేశ్వరస్వామి దేవస్థానం నందు ఆధ్యాత్మిక వాతావరణంలో "కార్తీక వన సమారాధన మహోత్సవం" ఘనంగా నిర్వహించడమైనదని చారిటీస్ అసిస్టెంట్ కమీషనర్, కార్యనిర్వాహణాధికారిణి కె.విజయలక్ష్మి తెలిపారు. తొలుత దేవదాయ ధర్మదాయ శాఖ డిప్యూటీ కమిషనర్ డీఎల్వి రమేష్ బాబు, చారిటీస్ చైర్మన్, వంశపారంపర్య ధర్మకర్త మల్లాడి కార్తీక్ నాయకర్, ఇతర ఎండోమెంట్ శాఖ అధికారుల సమక్షంలో వేద పండితులు, పురోహితులచే శ్రీ బాలాత్రిపుర సుందరీ సమేత సంగమేశ్వర స్వామి వారికి నైవేద్యం సమర్పించిన అనంతరం వన సమారాధన ఘనంగా ప్రారంభించడమైనదని ఈవో తెలిపారు. ఈ సందర్భంగా 'అన్న సమర్పణ' కార్యక్రమానికి దేవస్థానం పరిసర ప్రాంత భక్తులు సుమారు 1000 మంది పాల్గొనడమైనదని, వీరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేశామని, చారిటీస్, విద్యా సంస్థల సిబ్బంది సహకారంతో, భవానీలు, అయ్యప్ప స్వామి భక్తుల భజన బృందాల భక్తి పాటల నడుమ అహ్లాదకర భక్తి పూరిత వాతవరణంలో వన సమారాధన మహోత్సవం విజయవంతంగా ముగిసిందని ఈవో విజయలక్ష్మి తెలియజేశారు. ఈ మహోత్సవంలో చారిటీస్ పూర్వ ధర్మకర్త పొన్నమండ విజయ్‌కుమార్, విద్యా సంస్థల ప్రిన్సిపాల్‌లు ఉషారాణి, ఎస్.విజయకుమారి, హెడ్ మాస్టర్‌లు ఎం.సుబ్రహ్మణ్యం, బి.గంగాధర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, పురప్రముఖులు పాల్గొన్నారు.

# రాబోవు వర్షాలకు రైతులు సంసిద్ధంగా ఉండాలి

– వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు

**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** రౌతులపూడి మండలంలోని రైతులందరు రాబోవు మూడు రోజుల్లో వర్షాలకు రైతులు సిద్ధంగా ఉండాలని ఒక ప్రకటనలో తెలిపారు.వరి కోతలు వాయిదా వేసుకోవాలని వ్యవసాయ అధికారి రెడ్డి ఈశ్వరరావు అన్నారు.కోత కోసిన వరి చేనును కుప్పలుగా వేసుకొని భద్రపరుచుకోవాలని తెలిపారు.కోత కూసిన వరిచేనును కుప్పలుగా వేసుకొని భద్రపరుచుకోవాలన్నారు.

కోత కోసి నూర్చి అమ్మకానికి రెడీగా ఉన్న ధాన్యాన్ని భద్రత కొరకు గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్ర కేంద్రాల అధికారులను సంప్రదించాలన్నారు రెడీగా ఉన్న ధాన్యాన్ని మీ సమీపంలో గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లులకు తరలించుకోవాలని తెలియజేశారు.వర్షాల ప్రభావం పంటలపై తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.

## నేడు రౌతులపూడిలో జిల్లా కలెక్టర్ పర్యటన



**రౌతులపూడి,మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామాలలో కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి పర్యటించనున్నారని ఎంపీడీవో జి.శివరామ కృష్ణయ్య తెలిపారు.ములగపూడి,బంగారిపేట సమస్యాత్మిక గ్రామాలలో పరిశీలించడం జరుగుతుందన్నారు.మండలంలో పనిచేస్తున్నా అయా శాఖ అధికారులు అందరూ తమ బాధ్యతలు పట్ల సంసిద్ధంగా ఉండాలని సూచించారు.తాగునీరు విద్య పారిశుధ్యం మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి కార్యక్రమాల పట్ల తమ విధులు నిర్వహించాలన్నారు.

ములగపూడిలో విద్య,వైద్యం,పారిశుద్ధ్యం, డ్రైనేజీ పనులపై పరిశీలించి సీసీ రోడ్లు నూతన భవనాలు ప్రారంభం వంటి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొంటారని అన్నారు.

## జి.రాగంపేటలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలం, జి.రాగంపేట గ్రామంలో టిడిపి గ్రామ అధ్యక్షులు జల్దాని సుబ్రహ్మణ్యం (బాబీ) ఆధ్వర్యంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం అత్యంత శరవేగంగా జరిగింది. ఈ సందర్భంగా జల్దాని బాబీ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు చేసుకున్న ప్రతీ ఒక్కరూ పార్టీ కుటుంబ సభ్యులుగా ఉంటారని, అలాగే సభ్యత్వం కలిగిన ప్రతీ ఒక్కరికి రూ.5 లక్షలు ఇన్సూరెన్స్ కవరేజి ఉండడంతో పాటు, తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా సుమారు 200మంది సభ్యత్వాలు నమోదు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ టిడిపి సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.


సూర్య
తూర్పుగోదావరి
గురువారం, 28 నవంబర్ 2024




# గిరిజన గ్రామాల అభివృద్ధికి కార్యాచరణ







**– జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గిరిజన గ్రామాలకు రహదారులు, విద్య, వైద్యం అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మారేడుమిల్లి మండలంలోని బోదులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఎ.యం.కోట సమీపంలోని సంగువ కాలువపై నిర్మించిన రెండు వంతెనలు, జిపిఎస్ ప్రాథమిక పాఠశాలను,మినీ అంగన్వాడీ కేంద్రాన్ని, అదేవిధంగా గుడిసె పర్యాటక ప్రాంతానికి సంబంధించిన చెక్‌పోస్ట్ ను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ, వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించడం జరిగింది. ముందుగా బోదులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంతమంది వైద్యాధికారులు ఉన్నది, ఎంతమంది సిబ్బంది ఉన్నది జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులకు వెంటనే వైద్య పరీక్షలు నిర్వహించి ఆయా వ్యాధులకు ఉచిత మందులు అందజేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఏ మందులు ఉన్నవి,అదేవిధంగా మందులకు సంబంధించిన రిక్వైర్మెంట్ ఎప్పటికప్పుడు సమర్పించిమందులు అందుబాటులో పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో ప్రతీరోజు జ్వరాలకు సంబంధించి ఎన్ని పరీక్షలు నిర్వహించుచున్నది, ఎన్ని మలేరియా కేసులు నమోదు చేశారు ఆయన ఆరా తీశారు. ఆకుమామిడికోట గ్రామ సమీపంలోని సంగువ కాలువపై ఒక వంతెన ఒక కోటి 85 లక్షలు, రెండో వంతెన ఒక కోటి 35 లక్షల రూపాయలు వ్యయంతో ఉపాధి హామీ పథకం నిధులతో నిర్మించింది జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఆకుమామిడి కోట గ్రామంలోని జిపిఎస్ పాఠశాలను, మినీ అంగన్వాడి కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి విద్యార్థులకుఅర్థమయ్యేరీతిలోవిద్య బోధించాలన్నారు. మధ్యాహ్న భోజనపథకం ద్వారా ప్రతీరోజు విద్యార్థులకు భోజనం అందజేయాలన్నారు. ఏవిధంగా చదువుతున్నది జిల్లా కలెక్టర్ విద్యార్థులను అడిగితెలుసుకున్నారు. అంగన్వాడీ కేంద్రంలో ఎంతమంది బాలబాలికలు ఉన్నది అడిగి, గుడ్లు, పాలు, పౌష్టిక ఆహారం ప్రతీరోజు బాలబాలికలకు అందజేయాలని ఆయన ఆదేశించారు.అంగన్వాడీ కేంద్రంలో ఏవిధంగా విద్యనుబోధించుచున్నది కలెక్టర్ తెలుసుకున్నారు. ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా పివిటిజిలకు ఏ విధంగా గృహాలు ఏర్పాటు చేయుచున్నది, ఎంత డబ్బు ఇచ్చింది ఇంకా ఎంత డబ్బులు ఇవ్వవలసి ఉన్నది అనే అంశంపై ఆయా గృహాలలో వివరాలు డిస్ ప్లే చేయాలని ఆయన ఆదేశించారు. ఇంటింటికి కుళాయి పథకం ద్వారా ఆయా గ్రామాలలో కమిటీలు ఏర్పాటు చేసుకొని కుళాయిల ద్వారా వచ్చిన రుసుము ఆ గ్రామాలలోనే ఆ గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా వినియోగించేందుకు వారంరోజుల్లో కమిటీ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గుడిస పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐటీడీఏ, అటవీశాఖఅధికారులు,పుల్లంగిపంచాయితీప్రజలు పంచాయితీ తీర్మానాలతో పర్యాటక ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. గుడిసె పర్యాటక ప్రాంతానికి వచ్చే పర్యాటకులకు పుల్లంగి పంచాయతీలోని హెూమ్ స్టేయింగ్ ఏర్పాటు చేసుకుంటే పర్యాటకులు ఆయా గ్రామాలకు సంబంధించిన గిరిజన సాంప్రదాయ నృత్యాలు ప్రదర్శిస్తే తిలకించి పర్యాటకులు సంతోషిస్తారని కలెక్టర్ అన్నారు. అదేవిధంగా ఒకరోజు పర్యాటకులు నివాసముంటే డబ్బులు గిరిజనులకు వస్తాయన్నారు. గుడిసె పర్యాటక ప్రాంతానికి వచ్చే పర్యాటకులు సాయంకాలం ఆరు గంటల లోపు తిరిగి వచ్చే విధంగా అవగాహన కల్పించాలని, అదేవిధంగా ఆరు దాటిన తర్వాత వచ్చిన పర్యాటకులకు ఫైన్ వెయ్యాలన్నారు. పర్యాటక ప్రాంతానికి వచ్చిన పర్యాటకులు వాటర్ బాటిల్స్, తిని పడేసిన చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త కుండీలు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. గుడిసె పర్యాటక ప్రాంతానికి వచ్చే పర్యటకులు మందు (లిక్కర్) తీసుకొని వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా ఎవరైనా మందు తీసుకొని వెడితే అటువంటి వారిపై కఠినచర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పర్యాటక ప్రాంతంలో మరుగుదొడ్డి సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పర్యాటక ప్రాంతానికి వచ్చే భక్తులు వాహనాలకు అనుమతి లేకుండా కాలినడకలు వెళ్లితిరిగి వచ్చే విధంగా పర్యాటకులకు అవగాహన కల్పించాలన్నారు.పర్యాటక ప్రాంతంలో పంచాయతీ ద్వారాఒక వాలంటరీని ఏర్పాటు చేసుకోవాలన్నారు. పుల్లంగి పంచాయితీలో పర్యాటకులకు సంబంధించిన చెక్ పుల్లంగి నుండి ఆకు మామిడి కోట గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగిందని ఇది రద్దుచేసి వెంటనే ఆకుమాడుకోట గ్రామంలో పర్యాటకులకు సంబంధించిన చెక్‌పోస్ట్ పుల్లంగి గ్రామంలో ఏర్పాటు చేయాలని పుల్లంగి గ్రామంలో అద్దరి వలస నుండి పుల్లంగి గ్రామం మధ్య ఒక కిలోమీటర్ కు రోడ్ ఏర్పాటు చేయాలని.పుల్లంగి గ్రామంలో కమ్యూనిటీ భవనం ఏర్పాటు చేయాలని పుల్లంగి సర్పంచ్ వి.జార్జి బాబు, పి. ప్రేమ్‌కుమార్ రెడ్డి ఆయా గ్రామాలకు సంబంధించిన గిరిజనులు కలెక్టర్‌కి దరఖాస్తు సమర్పించారు.వైరామవరం మండలంలోని పివిటిజి లకు సంబంధించిన గృహాలు సకాలంలో పూర్తి చేయాలని, అదేవిధంగా వై.రామవరం మండలంలోని గ్రామాలకు రహదారులు ఏర్పాటు చేయాలని ఎంపీపీ కె.ఆనంద్, జడ్పిటిసి సుబ్బలక్ష్మి కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించారు. అదేవిధంగా రంపచోడవరం ఏరియా ఆసుపత్రి లో వైద్యం పొంది తిరిగి ఫీడర్ అంబులెన్స్‌లో మారేడుమిల్లి మండలం చెక్కవాడ గ్రామానికి వెళుతున్న బాలింత అంబులెన్స్ ఆగి ఉన్నదానిని జిల్లా కలెక్టర్ గుర్తించి ఆగి అంబులెన్స్‌లో వెళుతున్న మహిళా యోగక్షేమాలు తెలుసుకొని కొంత దూరం జిల్లా కలెక్టర్ ఫీడర్ అంబులెన్సును నడిపి తీసుకువెళ్లడం జరిగింది.జిల్లా కలెక్టర్ వెంట గిరిజన సంక్షేమశాఖఎగ్జిక్యూటివ్ఇంజనీర్ఐ.శ్రీనివాసరావు, తాసిల్దారులు బాలాజీ, వేణు, ఎంపీడీవో విశ్వనాధ్, డిప్యూటీ ఇంజనీర్లు సాయి సతీష్, ఉమా శంకర్, ఎంపీపీ యస్.లలిత,ఏఈలు సత్యనారాయణ, ప్రదీప్,ఫారెస్ట్‌రేంజ్ అధికారులు అనుష, ఏడుకొండలు తదితరులు ఉన్నారు.

## ఏపీని బాల్య వివాహ రహిత సమాజంగా చూద్దాం

**– విద్యార్థులతో ప్రతిజ్ఞ**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ను బాల్య వివాహ రహిత సమాజంగా చూడడమే లక్ష్యంగా బాల్య వివాహాలను నిర్మూలి ద్దామని రాజవొమ్మంగిలో బుధవారం ప్రతిజ్ఞ చేశారు. స్థానిక ఐసిడిఎస్ సిడిపి ఓ దేవమణి ఆధ్వర్యంలో సిబ్బంది ఆశ్రమ పాఠశాల బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. బాల్యవివాహ్ ముక్త్ 2030కు ఏపీని బాల్య వివాహ రహిత సమాజంగా చూడాలని బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల కలిగే నష్టాలు అనర్థాలు పిల్లలకు వివరించారు. బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరం, బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం అభివృద్ధికి ఆంటంగమే కాకుండా వారి కలలను సహకారం చేసుకొనే అవకాశం లేకుండా చేస్తుందని సిడిపిఓ దేవమణి తెలిపారు.. బాలల విద్య,భద్రత కోసం నా గళ్లాన్ని వినిపిస్తానని అలానే బాల్య వివాహాలను ఆపే ప్రయత్నంలోభాగంగా పంచాయతీ, ప్రభుత్వఅధికారులకు తెలియ పరుస్తాను అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బిపిడిలు ఉన్నారు.

## ప్రస్తుత వాతావరణం, తుఫాన్ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి

**– వ్యవసాయశాఖ జెడి విజయ్ కుమార్**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రస్తుత వాతావరణం, పరిస్థితులు తుఫాన్ వల్ల రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పెద్దాపురం మండలంలోని కట్టమూరు గ్రామంలో మండల వ్యవసాయాధికారి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో పొలంబడి క్షేత్ర దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా వ్యవసాయాధికారి ఎన్.విజయ్‌కుమార్, పెద్దాపురం ఏడిఎ నల్లి దైవకుమార్‌లు పాల్గొన్నారు. జెడి విజయ్ కుమార్ మాట్లాడుతూ తుఫాన్ పట్ల రైతు సోదరులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, ప్రతీ రైతు సేవా కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇంకా కోతలు కోయని రైతులు 2 నుంచి 3 రోజులు వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు. పొలంబడి కార్యక్రమం వల్ల రైతులకు ఖర్చులు తగ్గడమే కాకుండా ఆరోగ్యవంతమైన పంట వల్ల ఆదాయం పెరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఇండి గ్యాస్ పొలంబడిలో పాల్గొన్న రైతులకు తక్కువ విషపూరితం, రసాయనాలు లేని దిగుబడులు పొందవచ్చని తెలిపారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా పొలంబడి రైతులు పండించిన రైతులు ధాన్యాన్ని అమ్మించేందుకు వారితో ఒప్పందం చేసుకున్నట్లు జె.డి.విజయ్ కుమార్ తెలిపారు. ఏడిఎ దైవకుమార్ మాట్లాడుతూ పంట దశ, వరి వంగడాలు, వరి పంటను ఆశించే పురుగులు తెగుళ్ళు, లక్షణాలు, వాటి నివారణ గురించి రైతులకు వివరించారు. ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసే కసాయాలు ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఇఓలు స్రవంతి, ప్రసాద్, నాగేశ్వరరావు, నల్లల గోవిందు, రైతులు, వ్యవసాయ, ఉద్యాన సహాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ పనులు పరిశీలన



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలంలోని నిర్వహిస్తున్న పల్లె పండుగ పనులను పంచాయతీ రాజ్ డిఇ రామకృష్ణయ్య, ఏఇఇ శ్రీనివాసరావుతో కలసి బుధవారం పరిశీలించడం జరిగింది. దీనిలో భాగంగా మండలంలోని గోరింట-మల్లాం రోడ్డు నిర్మాణ పనులను (రూ.90 లక్షలతో చేపడుతున్న) పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో నిర్వహిస్తున్న పల్లె పండుగ పనులను పంచాయతీరాజ్ ఎస్ఇ, ఇఇ ఆదేశాల మేరకు డిశంబర్ నెలాఖరుకి పూర్తి చేయడం జరుగుతుందని వారు తెలిపారు. వారి వెంట టెక్నికల్ అసిస్టెంట్ బండారు మణికంఠ, తదితరులు ఉన్నారు.

## నేడే రామారావుపేటలో వేద స్వస్తి

**కాకినాడ,మేజర్‌న్యూస్ :** శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ఐదు గంటల నుండి స్థానిక రామారావుపేట ఇండియన్ బ్యాంకు (ఆంధ్రాబ్యాంకు) పక్కన ఉన్న వేద విజ్ఞాన ప్రతిష్టాన కార్యాలయంలో జరుగుతుందని ప్రతిష్టాన కమిటీ ఉపాధ్యక్షులు డాక్టర్ యాతగిరి పరశురామ్, సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూరి సంయుక్తంగా తెలిపారు. ఈ వేద స్వస్తి కార్యక్రమాన్ని సంఘ ముఖ్య సలహాదారులు నాగమహాశయ సహకారంతో నిర్వహిస్తున్నారని వివరించారు. సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు పసుమర్తి సత్యనారాయణమూర్తి అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంగా పురోహిత బ్రహ్మ ప్రతిష్టాన వేద విభాగ అధ్యక్షులు రాయప్రోలు ప్రసాద్ శర్మను సంఘం తరఫున సత్కరిస్తారు. అందరూ వేద సృష్టి కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా విజ్ఞప్తి చేశారు. శ్రీ బ్రాహ్మణ అభివృద్ధి సమాఖ్య సేవా సంఘం తరఫున ఇప్పటివరకు బ్రాహ్మణ సమాజానికి మరియు ప్రజలకు అందించిన సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా పసుమర్తి సత్యనారాయణ మూర్తి వివరిస్తారు.

## ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి

**– ఎమ్మెల్యే చినరాజప్ప**



**పెద్దాపురం,మేజర్ న్యూస్ :** పెద్దాపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ ఆసుపత్రి నందు ఆసుపత్రి అభివృద్ధి కమిటి సమావేశం సూపరింటెండెంట్ డా.సతీష్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులుతో పాటు, వైద్య సిబ్బంది కూడా ప్రజలకు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన సూచించారు. అలాగే ఆసుపత్రికి కావలసిన పరికరాలు ఏమైనా అవసరం ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డా.సతీష్‌రెడ్డి ఆసుపత్రికి కావలసిన పరికరాలు, మందులు వంటి వాటిపై వివరించారు. దీనిలో భాగంగా సామర్లకోట మాజీ జడ్పిటిసి సభ్యులు గుమ్మళ్ళ రామకృష్ణ ఆర్థిక సహకారంతో అందించిన గ్రాస్ కట్టర్‌ను ఆసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజా సూరిబాబురాజు, టిడిపి పట్టణాధ్యక్షులు రంధి సత్యనారాయణ, టిడిపి నాయకులు కొరిపూరి రాజు, ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు వంగలపూడి సతీష్, సంజీవ్ కుమార్, మేడిశెట్టి కుమారి, మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి, వైద్యులు విజయశేఖర్, వైద్య సిబ్బంది, ఫార్మసిస్ట్ పద్మజ, పలువురు టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు అరికట్టాలి అంటే అందరి సహకారం కావాలి

**– చింతూరు ఐసిడిఎస్ సిడిపిఓ విజయగౌరీ**



**చింతూరు, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు అరికట్టాలి అంటే అందరి సహకారం కావాలి అని చింతూరు సి. డి.పిఓ.విజయగౌరీ అన్నారు. బుధవారం చింతూరు ప్రభుత్వ జూనియర్ కళ శాలలో విద్యార్థులకు బాల్ వివాహముక్త భారత్ లైవ్ కార్యక్రమాన్ని విద్యార్థులు చూపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ చేతులమీదుగా బాల్య వివాహల ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని లైవ్ టెలికాస్ట్ ధ్వారా విద్యార్థులకు చూపించి అవగాహనా కల్పించారు. మహిళా మరియు శిశు అభివృద్ధి సంక్షేమశాఖ బాల్య వివాహాల అరికట్టాలని, ప్రతి మహిళ అవగాహన చేసుకుని గ్రామాల్లో మన వంతు అవగాహన కలిగించే బాధ్యత మనపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జన కళ్యాణ్ సొసైటి డైరెక్టర్ నాగేశ్వరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ఉపాధ్యాయులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాల అకడమిక్ కౌన్సిల్ తొలి సమావేశం విజయవంతం


**– డాక్టర్ బిఈవిఎల్ నాయుడు**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాల(స్వయం ప్రతిపత్తి)తొలి అకడమిక్ కౌన్సిల్ సమావేశం విజయవంతంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజి కళాశాలల అకడమిక్ డైరెక్టర్ , ప్రిన్సిపాల్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల బోర్డు హాలులో అకడమిక్ కౌన్సిల్ సమావేశం జరిగింది. ఆఫ్లైన్ మరియు ఆన్లైన్ మార్గాలలో జరిగిన ఈ సమావేశంలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఇంచార్జ్ ఉపకులపతి ప్రొఫెసర్ వై శ్రీనివాసరావు, యూనివర్సిటీ ఆంగ్ల విభాగాధిపతి ప్రొఫెసర్ డి జ్యోతిర్మయి, ఆదికవి యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి వెంకటేశ్వరరావు క్రిఫి సాఫ్ట్వేర్ డైరెక్టర్ కె కృష్ణారెడ్డి తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఆదిత్య గీతంతో ప్రారంభమైన ఈ సమావేశంలో కళాశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ నాక్ లో 3.66/4 సిజిపిఏ పాయింట్లతో రాష్ట్రంలోనే అత్యధిక స్కోరును సాధించి ఏ ప్లస్ ప్లస్ గ్రేడ్ తోపాటు అటానమస్ స్టేటస్ సాధించడం జరిగిందని ఇదొక అద్భుత విజయమని అన్నారు. అకడమిక్ కౌన్సిల్ నెంబర్ సెక్రెటరీ డి బ్యుల సమావేశ ఎజెండా, కోర్సుల వివరాలు, సాధించిన విజయాలు , అకడమిక్ క్యాలెండర్, కళాశాలలో నిర్వహిస్తున్న సామాజిక కార్యక్రమాలు , ప్లేస్మెంట్స్, విద్యాభివృద్ధికోర్సులు, పాఠ్య ప్రణాళిక, పరీక్ష విధానం వంటి విషయాలు వివరించారు. అనంతరం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ వై శ్రీనివాసరావు ఆదిత్య విద్యాసంస్థల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. కళాశాలలో పాటిస్తున్న నాణ్యత ప్రమాణాలను, ప్లేస్మెంట్స్ లో సాధించిన విజయాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. తగు సూచనలను, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఇంచార్జ్ ఉపకులపతి మరియు ప్రొఫెసర్లకు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభాల బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్లు, అకడమిక్ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## వరిలో విత్తన శుద్ధి - నారుమడి యాజమాన్యం

**– డా.చల్లా వెంకట నరసింహరావు**




**పెరవలి, మేజర్ న్యూస్ :** ప్రస్తుతం రబీ వరి పంట కొరకు తూర్పు గోదావరి జిల్లా లో రైతులు విత్తనాలు వేసుకొని, ముమ్మరంగా నారుమళ్ళు పెంచుకొనే పనులలో నిమగ్నం అయ్యారని, ఈ తరుణం లో చేపట్టవలసిన విత్తన శుద్ధి, నారుమడి యాజమాన్యం గురించి వివరాలను ఏరువాక కేంద్రం,రాజమహేంద్రవరం శాస్త్రవేత్తలు డా. చల్లా వెంకట నరసింహ రావు, డా. మానుకొండ శ్రీనివాస్ నవంబర్ 27వ తేదీ బుధవారం మేజర్ న్యూస్ ద్వారా రైతులకు తెలియ జేస్తున్నారు.తూర్పు గోదావరి జిల్లా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. చల్లా వెంకట నరసింహ రావు మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ, ప్రస్తుత దాల్వా సీజనులో రైతాంగం కొద్దిపాటి మెళకువలను పాటించి, నారుమడిని సంరక్షించుకొంటే మంచిదని విత్తన శుద్ధి విధానం గురించి వివరించారు.వరిలో విత్తనశుద్ధి కొరకు, ఒక కిలో విత్తనానికి,కార్బన్డజిమ్ 25 శాతం ం మాంకోజెబ్ 50 శాతం మిశ్రమ శిలీంద్రనాశనిని 2 గ్రా. కిలో విత్తనం నకు చొప్పున (అనగా 2 గ్రాముల శిలీంద్ర నాశనిని లీటరు నీటిలో కరిగించి కిలో వితనానికి పట్టించాలి), కిలో విత్తనానికి తడి విత్తన శుద్ధిలో వాడాలి. అదే పొడి విత్తనశుద్ధికి అయితే పై శిలీంద్ర నాశనిని కిలో విత్తనానికి 4గ్రా. చొప్పున వాడాలి అన్నారు.

-నారుమడి యాజమాన్యం : నారుమడిని 10-12 రోజుల వ్యవధిలో 3 దఫాలు దమ్ము చేసి చదును చేయాలి. 5 సెంట్లు నారుమడికి 2 కిలోల నత్రజని (విత్తనం విత్తే ముందు 1 కిలో, విత్తిన 10-14 రోజులకు 1 కిలో) 1 కిలో భాస్వరం, 1 కిలో పొటాష్ నిచ్చే ఎరువులను దుక్కిలో వేయాలి. విత్తన శుద్ధి చేసి, మొలక కట్టిన విత్తనాన్ని సెంటుకు 5 కిలోల చొప్పున చల్లుకోవాలి.జింకు లోపాన్ని గమనిస్తే, 2. 0 గ్రా. జింకు సల్ఫేట్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.విత్తిన 10 రోజులకు క్యార్బొఫ్యూరాన్ 3 జి గుళికలు సెంటుకు 160 గ్రా. చొప్పున వేయలి లేదా మోనోక్రోటోఫోస్ 1.6 మి.లీ లేదా క్లోరిఫైరిఫాస్ 2.5 మి. లీ. లీటరు నీటికి కలిపి, విత్తిన 10 మరియు 17 రోజులకు పిచికారి చేయాలి. నారు తీయడానికి 7 రోజుల ముందు సెంటు నారు మడికి 160 గ్రా. క్యార్బొఫ్యూరాన్ గుళికలు వేసి, పలుచగా నీరు పెట్టాలి. నారుమడిలో కాండం తొలిచే పురుగు, వాటి గుడ్లు కనిపిస్తున్నాయని, కాబట్టి పై సస్యరక్షణ చర్యలతో పాటు, ప్రధాన మడిలో నాట్లు వేసే ముందు, నారు కొసలు త్రుంచి నాటుకోవాలన్నారు.

## బాల్యవివాహాలు లేని భారతదేశాన్ని నిర్మించాలి

**– పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ పద్మావతి, ఎంపీడీవో శ్రీ లలిత**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఐసిడిఎస్. సిడిపిఓ ఆధ్వర్యంలో అంగన్వాడీలు హెల్పర్లు సూపర్వైజర్లతో పెద్దాపురం ఐసిడిఎస్ కార్యాలయం నుంచి మున్సిపల్ సెంటర్ మెయిన్ రోడ్డు మీదగా ర్యాలీ నిర్వహించారు 100శాతం బాల్యవివాహాలు లేని దేశాన్ని నిర్మూలించాలని స్లోగన్లతో ర్యాలీని కొనసాగించారు అనంతరం , ఐసిడిఎస్ సిడిపిఓ జి. ఉష మాట్లాడుతూ . బాల్యవివాహాల రహిత భారతదేశాన్ని నిర్మూలించుకోవాలని ప్రజలందరూ అవగాహనతో మెలగాలని , ఆడపిల్లలను పెళ్లి వయసు వచ్చేవరకు పెళ్లి చేయరాదని , ప్రధానమంత్రి అధ్యక్షతన బాల్య వివాహరహిత భారత్ కార్యక్రమాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు పది రోజులపాటు రోజుకొక కార్యక్రమం చొప్పున పది రోజుల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రతి వార్డులోనూ ప్రతి గ్రామంలోనూ అవగాహన సదస్సు నిర్వహించి బాల్య వివాహ రహిత దేశం కొరకు మనమందరం కలిసికట్టుగా పోరాడాలని సిడిపిఓ ఉష కోరారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ పద్మావతి ఎంపీడీవో శ్రీ లలిత మాట్లాడుతూ బాల్య వివాహాల పట్ల తల్లిదండ్రులు ప్రజలు అందరు అవగాహన కలిగి ఉండాలని బాల్యవివాహాలు చేయరాదని అలా చేసిన ఎడల కఠిన చర్యలకు బాధ్యులవుతారని వారు ఇరువురు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది సూపర్వైజర్లు ఏ చంద్రకళ , బీబీ, నిర్మల , మంగ అంగన్వాడీలు కార్యకర్తలు హెల్పర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎక్సైజ్ దాడులలో 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం -2 లీ. సారాయి స్వాధీనం



**పెద్దాపురం, మేజర్‌న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు ఆదేశాల మేరకు ఆధ్వర్యంలో పెద్దాపురం సర్కిల్ పరిధిలోని బుధవారం జగ్గంపేట మండలంలోని గోవిందపురం గ్రామంలో సారాయి తయారీకి నిల్వ ఉంచిన సుమారు 400 లీ. బెల్లపు ఊట ధ్వంసం చేసి, కేసు నమోదు చేయడం జరిగిందని.

అలాగే గండేపల్లి మండలంలోని సూరంపాలెం గ్రామంలో నాటుసారాయి అమ్ముతున్న ఒక వ్యక్తిని అరెస్టు చేసి, అతని వద్ద నుండి 2 లీ. సారాయి స్వాధీనం చేసుకుని, నిందితుడిని రిమాండ్‌కు తరలించిన్నట్లు ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్సైలు ప్రసాదరావు మరియు ఎక్సైజ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష బిల్వార్చన



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి, క్షేత్రపాలకుడు విశ్వేశ్వర స్వామి, ఆత్రేయపురం బాలాత్రిపుర సుందరి సమేత రాజరాజేశ్వరస్వామి ఆలయాల్లో బుధవారం బుధవారం లక్ష బిల్వార్చన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయ ప్రదక్షణం, రుద్రాభిషేకం, కుంకుమ, విభూది అర్చన, శాంతి కళ్యాణం తదితర కార్యక్రమాలను కనుల పండుగగా నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో నల్లంచక్రధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితాను దోషరహితగా రూపొందించాలి

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఓటరు జాబితాను దోషరహితగా రూపొందించడంలో సంబంధిత అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర మైన్స్ అండ్ జువాలజీ శాఖ కమిషనర్ మరియు డైరెక్టర్, కాకినాడ జిల్లా ఎలక్ట్రోల్ రోల్ అబ్జర్వర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలితో కలిసి ఎస్ఎస్ఆర్-2025 ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణపై ఈఆర్ఓలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, నోడల్ అధికారులతో ఆయన సమీక్షించారు. తొలుత ప్రవీణ్ కుమార్ కు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అబ్జర్వర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణకు ఓటర్ల జాబితా ఎంతో కీలకమైనదని అటువంటి జాబితా రూపకల్పనలో ఎటువంటి తప్పులకు తావులేకుండా స్వచ్ఛమైన ఓటర్ల జాబితాను రూపొందించేందుకు పకడ్బందీగా ఓటర్ల జాబితా స్క్రూట్నీ చేయాలన్నారు. గ్రామస్థాయిలో బిఎల్వోలను సెన్సిటైజేషన్ చేయాలని ఆయన అన్నారు. ఓటర్ జాబితా రూపకల్పనలో రాజకీయ పార్టీలు కూడా భాగస్వామ్యలు కావాలని ఆయన సూచించారు. రానున్న నెల రోజుల సమయంలో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని బిఎల్ఓ లతో ఇఆర్ఓలు సమావేశం నిర్వహించాలని ఆయన తెలిపారు. స్వచ్ఛమైన ఓటర్ల జాబిత రూపకల్పనకు బిఎల్ఓల సేవలను వినియోగించు కోవాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఓటర్ల తొలగింపు సమయంలో ఒకటికి రెండుసార్లు క్షుణంగా పరిశీలించాలన్నారు. ఓటు నమోదు, సవరణకు అర్హులైన వారు ఎవరైనా సరే ఫారం 6, 7, 8 ధరఖాస్తు ఫారాలను అందజేయాలన్నారు. ఓటరు నమోదు కార్యక్రమంలో రాజకీయపక్షాల ప్రతినిధులను




కూడా భాగస్వామ్యం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడూతూ జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయా అంశాలను ఆయనకు వివరించారు. జిల్లాలో ఒక పార్లమెంట్ నియోజకవర్గం, 7 అసెంబ్లీ నియోజవర్గాలు ఉన్నాయని, 7మంది ఈఆర్ఓలు ఉన్నారన్నారు. ఓటరు జాబితాహకు సంబంధించి అక్టోబరు 29 నాటికి 16,35 030 మంది ఓటర్లుగా నమోదైయ్యరన్నారు. వీరిలో 8,04,886 మంది పురుషులు ఉండగా 8,30,052మంది మహిళలు, 190 మంది ఇతరులు ఉన్నారన్నారు. జిల్లాలో 1640 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని వాటన్నింటిని పరిశీలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగా కాకినాడ జిల్లాలో తుని అసెంబ్లీ నియోజకవర్గంలో 224 పోలింగ్ కేంద్రాల్లో 2,24,915 మంది ఓటర్లు, ప్రత్తిపాడు నియోజకవర్గంలో 227 పోలింగ్ కేంద్రాల్లో 2,17,459 మంది ఓటర్లు, పిఠాపురం నియోజకవర్గంలో 242 పోలింగ్ కేంద్రాలు 2,38,031 మంది ఓటర్లు, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో 264 పోలింగ్ కేంద్రాల్లో 2,68,959 మంది ఓటర్లు, పెద్దాపురం అసెంబ్లీ నియోజకవర్గంలో 201 పోలింగ్ కేంద్రాల్లో 2,14,933 మంది ఓటర్లుబీ కాకినాడ సిటీ నియోజకవర్గంలో 234 పోలింగ్ కేంద్రాల్లో 2,41,633 మంది ఓటర్లుబీ జగ్గంపేట నియోజకవర్గంలో 248 పోలింగ్ కేంద్రాల్లో 2,30,100 మంది ఓటర్లు ఉన్నారు. మొత్తం జిల్లాలో 1640 పోలింగ్ కేంద్రాల్లో,16 లక్షల 35 వేల 030 మంది ఓటర్లు ఉన్నారని ఆయన వివరించారు.

జిల్లాలో 2025 ఓటర్ల జాబితా సవరణలో భాగంగా ఈనెల 9, 10 మరియు 23, 24 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. డిసెంబర్ 24 నాటికి క్లెయిమ్‌లను అభ్యంతరాలను పరిష్కరించడం పూర్తిచేస్తామ న్నారు. తుది జాబితాను 2025 జనవరి 6న ప్రచురించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రత్యేక కార్యక్రమాలు ద్వారా అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ వివరించారు. సమావేశంలో కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, డీఆర్వో జేవెంకట్రావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస.మల్లిబాబు, కె. శ్రీరమణి, వివిధ నియోజకవర్గాల ఈఆర్వోలు రాజకీయ పార్టీకి చెందిన ప్రతినిధులు జి.సాయిబాబా (తెదేపా), ఆర్.వెంకటేశ్వరరావు (వైకాపా)బీ ఎస్.అప్పారావు (బీఎస్పీ), కె.కృష్ణమోహన్ (ఆప్) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతులు లేని ఇసుక రీచ్‌లలో తవ్వకాలు జరిపితే చర్యలు

**- డి.ఎస్.పి. వై.గోవిందరావు**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామాల్లో అనుమతులు లేని చోట్ల ఇసుకతవకాలు జరిగితే శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డి.ఎస్.పి. వై.గోవిందరావు అన్నారు. ఆయన బుధవారం ఇసుక రీచ్‌లను పరిశీలించారు. అనంతరం ఎస్సీ ఎస్టీ కేసులను విచారణ చేశారు బాధితులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాత్రి వేళల్లో ఇసుక తవ్వకాలు జరిగితే వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఇటీవల అక్రమంగా ఇసుకతవల్లిస్తున్న వాహనాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని చెప్పారు. రాంపుల్లో తవ్వకాలపై నిఘా ఉంచినట్లు చెప్పారు. ప్రభుత్వ నిబంధన విరుద్ధంగా తవ్వకాలు జరిపితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదన్నారు. ఆయన వెంట ఎస్సై ఎస్.రాము, సిబ్బంది ఉన్నారు.

## అన్నవరం దేవస్థానం పాత ఈవో కె.రామచంద్ర మోహన్‌కి ఘనంగా వీడ్కోలు

**- నూతన ఈవోగా బాధ్యతలు స్వీకరించిన వెంద్ర త్రినాధరావు**





**అన్నవరం, మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలోని నిత్య కల్యాణ మండపంలో బుధవారం ఉదయం 10 గంటలకు పాత ఈవో కే.రామచంద్ర మోహన్ సంవత్సరం కాలంగా విశేష సేవలు అందించి రిలీవ్ కాబోతున్న సందర్భంగా దేవ స్థానం సిబ్బంది చిరు సత్కారం ఏర్పాటు చేశారు. ఈవో దంపతులకు శాలువాని కప్పి ఆయన చిత్రపటాన్ని అందజేశారు. అనంతరం ఈవో రామచంద్ర మోహన్ నుంచి నూతన ఈవో వేంద్ర త్రినాద రావు చార్జ్ తీసుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేద పండితులు వేద ఆశీర్వ చనం చేశారు. ఈవో త్రినాధరావు మాట్లాడుతూ వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుం టానని అన్నారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

**- బాల్య వివాహ ముక్త్ భారత్" క్యాండిల్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి, కలక్టర్, న్యాయవాదులు**
**- జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత**
**- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని, చిన్న వయస్సులో వివాహం చేయడం వల్ల బాలికల విద్య, ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణం " నుంచి పుష్కర్ ఘాట్ వరకు " బాల్ వివాహ ముక్త్ భారత్" జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన క్యాండిల్ ర్యాలీలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి గంధం సునీత, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి శ్రీమతి గంధం సునీత మాట్లాడుతూ "బాల్ వివాహ ముక్త్ భారత్" జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు హైకోర్టు సూచనలతో జిల్లాలో బాల్య వివాహాల వలన కలిగే అనర్థాలపై విస్తృత ప్రచారం లో భాగంగా నిర్వహించడం జరిగిందన్నారు. బాల్యవివాహాలు నిరోధించే విధంగా ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అందులో భాగంగానే అంగన్వాడి, ఆశ, మహిళా పోలీసులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు, 21 సంవత్సరాలలోపు మగ పిల్లలకు వివాహం చేస్తే చట్టరీత్యా నేరమని వారి వివాహానికి పాల్పడిన వారికి రెండు సంవత్సరాలు వరకు శిక్ష పడుతుందన్నారు. బాల్యంలో వివాహాలు చేయడం వలన వారి ఆరోగ్యం పాడవడంతో పాటు వారి కుటుంబ పరిస్థితులు మంచి స్థితిలో చేరుకోలేని విధంగా ఉంటాయన్న ఉద్దేశంతో 2006లో బాల్యవివాహాల నిరోధిక చట్టాన్ని తీసుకు రావడం జరిగిందని పేర్కొన్నారు. బాల్య వివాహాలు చేస్తున్నట్లు ఎక్కడైనా సమాచారం ఉన్నట్లయితే వాటిని నిరోధించే విధంగా వెంటనే గ్రామ స్థాయి అడ్మినిస్ట్రేషన్ అధికారికి గాని, జిల్లా స్థాయిలో కలెక్టర్‌కుగాని సమాచారాన్ని అందించాలన్నారు. బాల్యవివాహాలు జరుగుతున్న సమాచారం మీ దృష్టికి వచ్చిన వెంటనే మాకు సమాచారం అందిస్తే మా పరిధిలో పారా లీగల్ వాలంటీర్లు, లీగల్ ఎయిడ్ క్లినిక్స్, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ఆ బాల్యవివాహాలను నిరోధించి వారికి రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు.

జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ "బాల్ వివాహ ముక్త్ భారత్" ప్రచారం ద్వారా దేశాన్ని బాల్య వివాహ రహితంగా మార్చడంపై కేంద్ర ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో లీగల్ సర్వీస్ అథారిటీ, జిల్లా అడ్మినిస్ట్రేషన్ సమన్వయంతో జిల్లాస్థాయి కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామన్నారు. బాల్యవివాహాలు దేశంలో గ్రామంలోని పట్టణంలోనూ జరగకూడదనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి కుటుంబంతో నాకు సమాజంలో, గ్రామాల్లో పట్టణంలో పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలన్నారు. బాల్యవివాహాల నిరోధక చట్టాన్ని 2006 సంవత్సరంలో తీసుకొచ్చినప్పటికీ అక్కడక్కడ బాల్య వివాహాలు జరగటం వారికి రక్షణ కల్పించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క బాల్యవాహం నమోదు కాకూడదని లక్ష్యంతో జిల్లాలో మహిళా శిశు సంక్షేమ శాఖ,విద్య, జి ఎస్ డబ్ల్యూ, రెవిన్యూ, పంచాయతీ, న్యాయశాఖ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చేస్తున్నామన్నారు. బాల్యవివాహాలు ఒక సాంఘిక దురాచారం అని, బాల్య వివాహాలు కారణంగా బాలిక విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధిలపై తీవ్ర ప్రభావం చూపుతాయన్నారు. బాలివాహాలు చర్చిలు, దేవాలయాల్లో జరిగేటప్పుడు సంబంధిత నిర్వాహకులు వెంటనే మహిళా శిశు సంక్షేమ శాఖ, తాసిల్దార్ తెలియజేస్తే ఆ వివాహాన్ని మనం నిరోధించగలుగుతామన్నారు. తెలియజేయాలన్నారు. 18 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు వివాహం చేయవద్దని , వారు బాగా చదువుకొని భవిష్యత్తులో వారి లక్ష్యాన్ని సాధించేందుకు మనందరం సహకరిద్దామని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో సహాయ సహకారాలతో అవగాహన కల్పిద్దామన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా కలెక్టర్ పుష్కర్ ఘాట్ నందు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి కె. విజయ కుమారి, జిల్లా అధికారులు, అంగన్వాడి, ఆశ, మహిళా పోలీసులు, న్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీస్ దివ్య స్వర్ణ రథయాత్రకు విశేష స్పందన



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కార్తీక మాసం సందర్భంగా బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో సోమనాధేశ్వర వజ్ర లింగ దర్శనం నిమిత్తం ఏర్పాటు చేసిన దివ్య స్వర్ణమ రథానికి భక్తుల నుండి విశేష స్పందన వచ్చింది. గత నాలుగు రోజులుగా కాకినాడ కాకినాడ ముఖ్య ప్రాంతాలలో ఈ రథయాత్రను సంస్థకు చెందిన బ్రహ్మకుమారీ చంద్రశేఖర్ (హిందూపూర్) బృందం నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2018లో హిందూపూర్ నుండి ఈ రథయాత్ర ప్రారంభమైందని, నాలుగు రాష్ట్రాలలో పర్యటన నిమిత్తం అన్ని ప్రాంతాలలో భక్తులకు దర్శన కల్పించాలన్న ఉద్దేశ్యంతో పర్యటనలు చేస్తున్నామన్నారు. ధర్మ జాగృతి తో పాటు పరమాత్మని దివ్య అవతరణ మరియు ఆయన కర్తవ్యములను అందరికీ తెలియ చేయాలన్న శుభసంకల్పంతో ఈ దివ్య స్వర్ణ రథయాత్రను ప్రధమంగా నిర్వహిస్తున్నామన్నారు. నేడు సమాజంలో అన్ని రంగాలలో భ్రష్టాచారము పెరిగి రోజురోజుకీ నైతిక విలువలు కోల్పోయి దుఃఖ అశాంతులు పెరిగిపోతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో పరమాత్మ తెలియజేస్తున్న సత్య గీతాజ్ఞానము, సహజ రాజయోగ శిక్షణ ద్వారా నైతిక విలువలను పెంపొందించి అందరి జీవితాలలో సుఖశాంతుల నెలకొల్పాలున్నదే తమ సంస్థ ప్రధాన ఆశయమన్నారు. మనం మారితే విశ్వం మారుతుందని, ప్రతి ఇల్లు కావాలి బృందావనంచ ప్రతి గ్రామం కావాలి నందనవనం అంటూ మానవసేవయే ఈశ్వరీయ సేవగా ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. యువ విభాగము ద్వారా యువతి యువకులలో క్రమశిక్షణ బాధ్యత యువత ప్రవర్తన నెలకొల్పుట లక్ష్యంగా ఉందన్నారు. గ్రామీణ వికాసము విభాగము ద్వారా ఆదర్శ గ్రామాల నిర్మాణము చేయాలన్నదే తమ ఆశయమన్నారు. ఇలా పలు అంశాలపై ప్రజల ప్రజలకు వివరిస్తూ అందరిని జాగృత చేయాలన్నదే ఆశయమన్నారు. కాకినాడ డీమార్ట్ సమీపాన ఉన్న బ్రహ్మకుమారి రాజయోగ మెడిటేషన్ సెంటర్ ద్వారా కార్తీక సందర్భంగా విశేష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సెంటర్ ప్రతినిధి మీరా గంగా మాట్లాడుతూ ద్వాదశ జ్యోతిర్లింగాలను ప్రతిష్టించి భక్తులందరి చేత దర్శింప చేసుకునే విధంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించామని భక్తుల నుండి విశేష స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో వాసవి, రాజు, రాముతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా దుర్వినియోగం, సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు



**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో సోషల్ మీడియా దుర్వినియోగం మరియు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె రత్నమాణిక్యం తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక అడ్వకేట్లు దర్మల లక్ష్మీనారాయణ, మడివి రవితేజ విచ్చేసి తమ అమూల్యమైన సూచనలు, సలహాలు అందించారు. అడ్వకెట్ డి.లక్ష్మీనారా యణ మాట్లాడుతూ సోషల్ మీడియాను ఉపయ్గెగించేటప్పుడు తగిన జాగ్రత్తలతో వ్యవహరించాలని, విద్యార్థులు క్రమశిక్షణతో విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తు అనవసర విషయాల్లో జోక్యం చేసుకోకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. సైబర్ నేరాలకు పాల్పడిన వారిపై ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం- 2000 ప్రకారం నేరస్తులకు ఎలాంటి శిక్షలు ఉంటాయి అనే అంశంపై వివరించారు. అడ్వకెట్ మడివి రవితేజ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో యువత సోషల్ మీడియా భ్రమలో పడి తమ విలువైన జీవితాలను చేజేతులా నాశనం చేసుకుంటున్నారు, కావున విద్యార్థులు బాధ్యతాయుతంగా ప్రవర్తించి తమ జ్ఞానాన్ని మంచి భవిష్యత్తు కోసం ఉపయోగించుకోవాలన్నారు. ఇతరులను భాదించే విధంగా సోషల్ మీడియాలో పోస్టు పెట్టి అనవసరంగా శిక్షకు గురి కావద్దన్నారు. సైబర్ క్రైమ్ వలన చాలామంది ఆర్థికంగా నష్ట పోతున్నారని కావున జాగ్రత్త వహించాలన్నారు. సైబర్ క్రైమ్, సోషల్ మీడియాకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా వాటిని ఎదుర్కొని నిలబడాలని, ఎటువంటి అగాయిత్యాలకు పాల్పడవద్దన్నారు. ఏదైనా సమస్య వచ్చినపుడు తమను సంప్రదించినట్లయితే తగిన సూచనలు, సలహాలు ఇచ్చి తమవంతు కృషి చేస్తామన్నారు. సైబర్ నేరాల బారిన పడితే 1930 నెంబర్ కు కాల్ చేసి పిర్యాదు చెయ్యవచ్చున్నారు. అనంతరం అతిథులు లక్ష్మీనారాయణ, రవితేజలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్,అధ్యాపకులు జి. వెంకట్రావు, ఆర్.సిహెచ్ నాగేశ్వరరావు, కె.శకుంతల, జి.హారతి, కె.శైలజ, కె.శ్రేదేవి, కె.శ్రీలక్ష్మి, జి.సాయికుమార్, ఎన్.రమేష్, బి.శ్రీనివాసరావు, పి.సుభద్ర, ఎస్.మూర్తి, వి.శీనయ్య, సంగం నాయుడు తదితర అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల నమ్మకాన్ని పెంచే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించాలి

**- అన్ని డెలివరీలు ప్రభుత్వ హాస్పిటల్‌లో జరగాలి, సుఖప్రసవాలకు మొదటి ప్రాధాన్యను ఇవ్వాలి**
**- ప్రభుత్వాసుపత్రుల్లో వైద్య పరికరాలు కండిషన్లో ఉంచుకోవాలి**
**- లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న పీహెచ్సీలకు షోకాజ్ నోటీసులు ఇవ్వండి - జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ప్రభుత్వ ఆసుపత్రి పట్ల మరింత గౌరవాన్ని పెంచే విధంగా వైద్యులు పనిచేయాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి ఆదేశించారు.

బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, జిల్లాలో ప్రభుత్వ హాస్పిటల్స్ సూపరింటెండెట్స్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ హాస్పటల్స్ పనితీరు, భవన నిర్మాణాలు, సదరన్ సర్టిఫికెట్లు జారీ, ఎఫ్ ఆర్ యస్ అటెండెన్స్, తదితర 12 అంశాలపై మండలాలు వారీగా సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ వైద్య అధికారులతో కలెక్టర్ పి.ప్రశాంతి సమీక్షిస్తూ లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను గుర్తించి వారికి షోకజ్ నోటీసులు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. నిరుపేదలు,మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా, సంతోషంగా జీవించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌లో స్నేహ పూర్వకమైన వైద్య సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలన్నారు. ప్రాథమిక, ఏరియా, జిల్లా ప్రధాన ఆసుపత్రులలో ఓపి సేవలు, ల్యాబ్ టెస్ట్‌లు, ఐపి సేవలు సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ఎన్‌సిడి సిడి 3.0 సర్వే ప్రగతి పై సమీక్షించారు. ఆర్‌సిహెచ్ పోర్టల్ లో నమోదు అయిన గర్భిణీలు, పిల్లలు సంఖ్య ను మెరుగు పర్చాలని ఆదేశించారు. ప్రతీ నెల జరిగే పిఎంఎస్‌ఎంఎ కార్యక్రమం క్రింద గర్భిణీ స్త్రీలుకు క్రమం తప్పకుండా వైద్య సేవలు అందించాలన్నారు. వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పై సమీక్షిస్తూ లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు పని తీరు మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో నార్మల్ డెలివరీల శాతాన్ని పెంచే విధంగా లక్ష్యాలను పూర్తి చెయ్యాలన్నారు. డెలివరీ కేసులన్నీ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే విధంగా ప్రజలకు నమ్మకాన్ని ప్రజల్లో కలిగించాలని, సుఖ ప్రసవాలకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చిన ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అటువంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సదరన్ సర్టిఫికెట్లు జారీలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన జారీ చేయాలన్నారు. క్రింది సాయి సిబ్బంది నుండి వైద్యాధికారి వరకు ఎఫ్ ఆర్ యస్ అటెండెన్స్ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. హాస్పిటల్ అభివృద్ధి సంఘం నిధుల నుంచి హాస్పిటల్ కావలసిన ఎక్విప్మెంటు, వైద్య పరికరాలు కొనుగోలు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె. వెంకటేశ్వరరావు, గవర్నమెంట్ హాస్పటల్ సూపరింటెండెంట్ డా.సూర్యప్రభ,డిసిహెచ్ఎస్ అధికారి డా. పద్మశ్రీరాణి, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.ఎన్.వసుంధర వైద్యాధికారులు, ప్రోగ్రాం ఆఫీసర్స్,జిల్లా వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


## మతోన్మోదుల చేతిలో భారత రాజ్యాంగాన్ని కాపాడుదాం

**- సిపిఐ (యంల్) రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారాజు**



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని మతామన్మోదుల చేతిలో నుంచి కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర సిపిఐ ఎంల్ లిబరేషన్ పార్టీ కార్యదర్శి బుగత బంగారాజు అన్నారు. భారతదేశంలో భారత రాజ్యాంగ రాజ్యాంగాన్ని వెనకబడిన మైనార్టీల దళితులు రక్షణ కోసం ఈ మధ్య అనేక రకాల మార్పులు చేర్పులు చేయడం జరిగిందన్నారు. రాజ్యాంగంలో ఉన్నటువంటి లౌకిక స్వామ్యావాదం తొలగించి రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చి మత తత్వవాదుల చేతిలో పెట్టుకోవాలని చూస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పుడు ఉన్నటువంటి పాలక ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఏజెండాను రాజ్యాంగంలో తీసుకువచ్చి భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని చూస్తుందన్నారు. ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా భారత రాజ్యాంగాన్ని రక్షించండి అంటూ కార్యక్రమాన్ని సిపిఐ ఎంఎల్ పార్టీ జాతీయ స్థాయిలో దేశవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రచారం సాగిస్తుందన్నారు. భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అన్ని వర్గాల వారికి అవసరం అన్నారు. రాజ్యాంగం ఉంటేనే భారత ప్రజలకు రక్షణ అని ఆయన తెలిపారు.

## మంత్రి దుర్గేష్‌ని కలిసిన పిఠాపురం జనసేన నాయకులు



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మరియు సినిమా ఆటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ని నిడదవోలులోని ఆయన కార్యాలయంలో పిఠాపురం జనసేన నాయకులు, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బి.ఎన్ రాజు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా బిఎన్ రాజు మాట్లాడుతూ... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి పదంలో పయనింపజేస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో, దృఢమైన సంకల్పంతో రాష్ట్రాన్ని తీర్చి దిద్దడానికి సిద్ధమైన మంత్రి కందుల దుర్గేశ్ అహర్నిశలు శ్రమిస్తున్నారని అన్నారు. మంత్రి దుర్గేషను మర్యాదపూర్వకంగా కలిసిన వారిలో... ఫిల్మ్ ఇండస్ట్రీ డైరెక్టర్ చంద్ర మహేష్, సినీ నిర్మాత ఆకుల సురేష్, పటేల్ తదితరులు ఉన్నారు.